# కర్నూలు | నంద్యాల వార్త

4 అక్టోబర్ 2025 శనివారం పేజీలు 4


## జీఎస్టీ తగ్గింపుతో రైతులకు లాభం : జిల్లా కలెక్టర్ సిరి



**కర్నూలు, అక్టోబర్ 03, ప్రభాతవార్త :**
జీఎస్టీ పన్నుల తగ్గింపుతో రైతులకు గణనీయమైన ప్రయోజనం కలుగుతుందని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. శుక్రవారం కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ పరికరాల ధరలు తగ్గడం వల్ల రైతులు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలందరికీ ప్రయోజనం కలిగే విధంగా జీఎస్టీ పన్నులను తగ్గించాయి. నిత్యావసర సరుకులు, వ్యవసాయ పరికరాలు, కార్లు, బైకులు, ట్రాక్టర్ల మీద పన్ను తగ్గింపులు చోటుచేసుకున్నాయి. ఒక్కో కుటుంబం నెలకు సుమారు వెయ్యి రూపాయలు ఆదా అవుతుంది" అని తెలిపారు. దుకాణదారులు పాత రేట్లకు వస్తువులు అమ్మితే ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. హెల్త్ ఇన్సూరెన్స్ పై కూడా జీఎస్టీ తగ్గినందున ప్రతి ఒక్కరూ ఆరోగ్య బీమా చేయించుకోవాలని సూచించారు. రైతులకు సూచనలు చేస్తూ కలెక్టర్, ఒకే పంట కాకుండా పంటల మార్పిడి చేయాలని, సహజ వ్యవసాయ పద్ధతులు పాటించాలని, లైవ్ స్టాక్ మిషన్ కింద లోన్లు తీసుకొని పాడి పశువులు పెంచుకోవాలని సూచించారు. ప్రజలు పిల్లలను చదివించి నిరక్షరాస్యత తగ్గించాలన్నారు. స్థానిక సమస్యలుగా బ్రిడ్జి నిర్మాణం, డ్రెయిన్ల శుభ్రత తదితర అంశాలు తన దృష్టికి వచ్చాయని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సంస్కరణలతో సాధారణ ప్రజలకు గణనీయమైన ఆదా అవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఏపీ ఎంఐపీ పీడీ శ్రీనివాస్, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే వ్యవసాయ పరికరాల ప్రదర్శన స్టాళ్లను సందర్శించారు.

# రక్తమోడిన.. దేవరగట్టు..!

- దేవరగట్టులో ఆగని రింగుకర్రల సమరం
- అర్ధరాత్రి జరిగిన బన్ని జైత్రయాత్రలో 100మందికిపైగా భక్తులకు గాయాలు 40మంది భక్తులకు తీవ్ర గాయాలు
- ఇద్దరు భక్తులు మృతి.. 5మంది భక్తుల పరిస్థితి విషమం
- బన్ని జైత్రయాత్రను తిలకించేందుకు లక్షల్లో తరలివచ్చిన భక్తులు
- బన్ని జైత్రయాత్రను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, తెదేపా ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి









**కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండలం దేవరగట్టు బన్ని జైత్రయాత్ర దేశవ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచింది. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని అనాదిగా దేవరగట్టు కొండపై మాళవి మల్లేశ్వర స్వాముల జైత్రయాత్ర వేడుకలో రక్తం చిందింది. సాంప్రదాయ వేడుకగా జరుగుతున్న ఈ జైత్రయాత్రను తిలకించేందుకు దేవరగట్టు చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో పాటు ఆంధ్ర,కర్ణాటక,తమిళనాడు,మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి లక్షల్లో భక్తులు తరలివచ్చారు. శ్రీ మాళమల్లేశ్వరుల కళ్యాణ మహోత్సవం అనంతరం కొండపై నుండి ఊరేగింపుగా శ్రీ మాళమల్లేశ్వర స్వాముల ఉత్సవమూర్తుల వేడుక ఉత్కంఠభరితంగా కొనసాగింది. అనాదిగా వస్తున్న ఆచారం మేరకు నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట,దేవరగట్టు గ్రామస్తులు మాళమల్లేశ్వరుల ఉత్సవ మూర్తులను గురువారం అర్ధరాత్రి అత్యంత భక్తిశ్రద్ధలతో గిరిపై నుండి కిందకు ఊరేగింపుగా తీసుకొచ్చారు.**

**ఆలూరు, అక్టోబరు 3, ప్రభాతవార్త**
ప్రజలు, భక్తులు డివిటిలు పెట్టుకొని రింగుకర్రలతో డుర్రు..గొబరక్ అంటూ నినదిస్తూ గట్టుపైకి ఒక్కసారిగా ఎగబాకారు. దేవరగట్టులో ప్రతిఏటా విజయదశమి రోజున అర్ధరాత్రి జరిగే మాళవి మల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవ ఊరేగింపు సంబరం ఇనుప రింగుకర్రల సమరానికి వేదికగా నిలిచింది. అనాదిగా వస్తున్న ఆచార, సాంప్రదాయాల ప్రకారం ఈ ఏడాది దేవరగట్టు గిరిపై విజయదశమి ఉత్సవ వేడుకలు సమరంగా సాగాయి. సాంప్రదాయాల ముసుగులో కొందరు రింగుకర్రలతో తలపడి ఆటవిక చర్యలకు పాల్పడుతుండడం సాదారణంగా మారిపోయింది. కర్రల సమరం కట్టడికి పోలీసులు చేపడుతున్న ముందస్తు చర్యలు భక్తుల కర్రల కరతాళనృత్యం ముందు చిన్నబోయాయి. గత 15రోజుల నుండి దేవరగట్టు చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజలకు బన్ని ఉత్సవాలపై కలెక్టర్, ఎస్పితో పాటు అధికారులు ముందస్తు అవగాహన కార్యక్రమాలు చేపట్టినా ఫలితం లేకుండా పోయింది. అలాగే నాటుసారా, అక్రమ మద్యం అరికట్టడంలో జిల్లా ఉన్నతాధికారులు పూర్తిగా విఫలం చెందారని భక్తులు ఆరోపిస్తున్నారు. అర్ధరాత్రి దేవరగట్టు కొండపై విజయదశమి బన్ని ఉత్సవ కర్రల సమరం అత్యంత ఉత్కంఠ, ఉద్రిక్త వాతావరణంలో కొనసాగింది. జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్ ఐపిఎస్, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌ల పర్యవేక్షణలో సుమారు 800మందితో భారీ పోలీసు బందోబస్తు మధ్య దేవరగట్టు బన్ని జైత్రయాత్ర జరిగింది. సుదూర ప్రాంతాల నుండి లక్షల్లో భక్తులు దేవరగట్టు జైత్రయాత్రను తిలకించేందుకు తరలివచ్చారు. రాత్రి 11గం॥ల వరకు కాలినడకన వేలాదిగా భక్తులు దేవరగట్టు ప్రాంతానికి చేరుకున్నారు. అర్ధరాత్రి గిరిపైకి డుర్రు..గోపరాక్..బహుపరాక్ అంటూ భక్తాదులు ఒక్కసారిగా ఇనుప రింగుకర్రలతో కదంతొక్కారు. అప్పటివరకు ప్రశాంతంగా ఉన్న దేవరగట్టు పరిసర ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. కాగడాలు, దివిటీలతో నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట, ఎల్లార్తి గ్రామాలతో పాటు చుట్టుపక్కల గ్రామప్రజలు కర్రలతో సమరానికి సై అంటూ ఉరకలేస్తూ గట్టుపైకి చేరుకున్నారు. శ్రీ మాళమల్లేశ్వరస్వాముల కళ్యాణ మహోత్సవం అనంతరం ఒంటిగంట ప్రాంతంలో కొండపై నుండి పాదాల కట్ట వద్దకు ఉత్సవ పల్లకిని ఊరేగింపుగా(జైత్రయాత్ర) తీసుకొచ్చారు. మణి, మల్లాసుర అనే రాక్షసుల బారి నుండి రుషులు తమనురక్షించుకునే క్రమంలో మాళవి మల్లేశ్వరులను ఆశ్రయించి రాక్షసులను అంతమోదించిన పిమ్మట విజయబావుట ఎగరేస్తూ మాలమల్లేశ్వరుల కళ్యాణోత్సవ జైత్రయాత్ర నిర్వహించడం అనాదిగా వస్తున్న సాంప్రదాయం. ప్రతి ఏట జరిగే ఈ జైత్రయాత్రలో..








• వివరాలు 2లో


## ఫ్లైయింగ్ వెడ్జ్ డిఫెన్స్ అండ్ ఏరోస్సేస్ సంస్థ ప్రతినిధులతో...

: మంత్రి బీసి. జనార్ధనరెడ్డి



**నంద్యాల, అక్టోబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి :**
రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం రోడ్లు భవనాలు, పెట్టుడులు, మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి. జనార్ధనరెడ్డిని ఫ్లైయింగ్ వెడ్జ్ డిఫెన్స్ అండ్ ఏరోస్సేస్ సంస్థ వ్యవస్థాపకులు సుహాస్ తేజస్కంధ సంస్థ ప్రతినిధి ఆర్. ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా మంత్రిని కలిసి రాష్ట్రంలో అటానమస్ కాంబోట్ ఎయిర్‌క్రాఫ్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ అండ్ టెస్టింగ్ ఫెసిలిటియూనిట్ ఏర్పాటుకు ఫ్లైయింగ్ వెడ్జ్ డిఫెన్స్ అండ్ ఏరోస్సేస్ సంస్థ వారు ఆసక్తిని కనబరిచారు. ఎపిలో సుమారు రూ.500కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఫ్లైయింగ్ వెడ్జ్ డిఫెన్స్ అండ్ ఏరోస్సేస్ సంస్థ వారు ఆసక్తి కనబరిచారు.

## పండగ పూట విషాధం

- నీటి ట్యాంకులో పడి బాలిక మృతి
- కన్నీరు మున్నీరైన తల్లిదండ్రులు



**మంత్రాలయం, అక్టోబరు03, ప్రభాతవార్త;**
మండల పరిధిలోని మాధవరం గ్రామంలో పండగపూట తీవ్ర విషాధం చోటు చేసుకుంది. అభం శుభం తెలియని ఓ బాలిక నీటి ట్యాంకులో మృత్యువాత పడింది. దీంతో బాలిక తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. వివరాల మేరకు... గ్రామానికి చెందిన బొమ్మిశెట్టి రామంజి కుమార్తె బొమ్మిశెట్టి రక్షిత(2) అనే బాలిక తమ ఇంట్లో ఆడుకుంటూ తాగే నీటి ట్యాంకులో పడింది. అయితే ఈ విషయం కుటుంబ సభ్యులు ఎవరూ గమనించలేకపోయారు. బాలిక కనపడడం లేదంటూ కాలనీ మొత్తం వెతికారు. అయితే బాలిక ఎక్కడా కనిపించలేదు. చివరికి తమ ఇంట్లో ఉన్న నీటి ట్యాంకులో బాలిక పడి ఉండడంతో బాలికను బయటకు తీశారు. అప్పటికే బాలిక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలుసుకున్నారు. దీంతో బాలిక తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

## వెంకటేశ్వరస్వామి వారి ఆలయాన్ని సందర్శించిన పీఠాధిపతి

**మంత్రాలయం, అక్టోబరు03, ప్రభాతవార్త;**
విజయదశమి పండగ సందర్భంగా శ్రీ రాఘవేంద్రస్వామి వారు ప్రతిష్టించిన ఓల్డ్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయాన్ని సుబుదేంద్రతీర్థులు సందర్శించారు. స్వామివారికి మంగళహారతి ఇచ్చి రథోత్సవాన్ని ఘనంగా ప్రారంభిచారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు.



## దేవరగట్టులో.. బన్ని ఉత్సవాన్ని దగ్గరుండి పర్యవేక్షించిన.. జిల్లా ఎస్పీ,ఆదోని సబ్ కలెక్టర్




**కర్నూలు అక్టోబర్ 03 ప్రభాతవార్త ప్రతినిధి:**
కర్నూలు జిల్లా, హోళగుంద మండలం దేవరగట్టు లో జరిగిన బన్ని ఉత్సవాన్ని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ , ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ ఐఏయస్ గారు లు దగ్గరుండి పర్యవేక్షించారు. బన్ని ఉత్సవం ముగిసిన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ... విజయదశమి పండుగ రోజు జరిగే బన్ని ఉత్సవాన్ని సంప్రదాయంగా కొనసాగించారన్నారు. ప్రశాంతంగా ముగిసిందన్నారు. గురువారం రాత్రి 12 గంటలకు ప్రారంభమై, శుక్రవారం ఉదయం 7 గంటలకు పూర్తయిందన్నారు. భక్తుల భద్రత దృష్ట్యా ఉత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించడానికి 1000 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామన్నారు. 10 డ్రోన్ కెమెరాలను వినియోగించామన్నారు. దేవరగట్టు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. బన్ని ఉత్సవంలో అనుకోని ఘటన వలన దురదృష్టవశాత్తు ఇద్దరు మృతి చెందారన్నారు. ఒకరు తలకు గాయమై, మరొకరు గుండెపోటుతో చని పోయారన్నారు. ఒక వారం నుండి 16 గ్రామాలలో 32 కు పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. చెక్ పోస్టులు ఏర్పాటు చేసి కర్రలు సీజ్ చేశామన్నారు. గతంలో కంటే ఈ సంవత్సరం గాయాలు తగ్గించే విధంగా కృషి చేసామన్నారు. ఎవరైనా కావాలనే మనస్పర్ధలతో గాయాలు చేసి ఉంటే అటువంటి వారిని సిసి కెమెరాలలో గుర్తించి, పరిశీలించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ మాట్లాడుతూ... గ్రామస్తులు ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకురావడంతో బన్ని ఉత్సవం ముగిసిందన్నారు. ఉత్సవంలో 90 మందికి గాయాలు అయ్యాయన్నారు. ఈ 90 మందిలో తీవ్రమైన గాయాలైన 25 మందిని మెరుగైన వైద్యం కోసం కర్నూలు, ఆదోని, ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించడం జరిగిందన్నారు. ఇద్దరు మృతి చెందారన్నారు. ఒకరికి తలకు గాయం కావడం, ఇంకొకరు గుండెపోటుతో మృతి చెందారన్నారు. గతంలో కంటె ఈ సారి బన్ని ఉత్సవంలో గాయాలు కాకుండా గట్టి చర్యలు చేపట్టి విజయవంతం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్ , డిఎస్పీలు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.



## ఆంధ్ర - తెలంగాణ జాతీయ రహదారి.. పనులు శరవేగం..!

: 167కే ఆరు లైన్ల జాతీయ రహదారి పనులు ప్రారంభం
: కల్వకుర్తి - నంద్యాల వరకు జాతీయ విస్తీర్ణ పనులు
: ఆత్మకూరు నుంచి సంగమేశ్వరం వరకు పనులను చేపట్టిన నేషనల్ హైవే
: ఈ పనులు పూర్తి అవుతే రెండు రాష్ట్రాలకు రాకపోకలు అధికం






**ఆత్మకూరు, అక్టోబర్03, ప్రభాతవార్త:**
ఆంధ్ర - తెలంగాణ రెండు రాష్ట్రాలకు అతి త్వరగా ప్రయాణం కొనసాగించే విదంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇది వరకే తెలంగాణ రాష్ట్రంలోని కల్వకుర్తి నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల జిల్లా వరకు 167కే ఆరు లైన్ల జాతీయ రహదారి పనులను చేపట్టే విదంగా అన్ని నేషనల్ హైవే ఆథారిటి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రాయలసీమ ముఖ ద్వారం నుంచి ఆంధ్రప్రదేశ్ రాజధాని విజయవాడ వరకు ఎన్‌హెచ్340సి జాతీయ రహదారి విస్తీర్ణ పనులు ఆత్మకూరు ప్రాంతంలో పూర్తికావస్తున్న నేపథ్యంలో తిరుపతికి త్వరగా చేరుకునేందుకు తెలంగాణ రాష్ట్రంలో సుదురా ప్రాంతాల నుంచి వస్తున్న ప్రయాణం అతి తక్కువ సమయంలోనే వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు తీసుకునే విదంగా కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారి విస్తీర్ణ పనులను చేపట్టేందుకు ఇది వరకు భూసేకరణ రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో చేపట్టారు. రైతులకు నష్టపరిహారం చెల్లింపు చేశారో లేదో తెలియదు కానీ తెలంగాణ రాష్ట్రంలోని కల్వకుర్తి నుంచి కొల్లాపురం, సోమశీల, సిద్దేశ్వరం, సంగమేశ్వరం మీదుగా సింగరాజుపల్లె, కొత్తమాడుగుల గోకవరం, దుద్యాల మీదుగా ఆత్మకూరు నేషనల్ హైవే 340సి రహదారి వరకు పనులు కొనసాగించేందుకు గత వారం రోజుల నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆపనులను చేపడుతున్నారు. మరో వైపు అధిక వర్షాలు కుంభ వృష్టితో పడుతున్న నేపథ్యంలో రైతన్నలు పంటలు సాగు మద్యలోనే జాతీయ రహదారి పనులు చపట్టడం మరో విశేషం. రెండు తెలుగు రాష్ట్రాల మధ్యలో కృష్ణనదిపై తీగాల బ్రిడ్జి నిర్మిస్తారా లేక బ్రిడ్జి కమ్ బ్యారేజి పనులు చేపడుతారా అనే విషయం తెలియాల్సి ఉంది. ప్రస్తుతం ఈ పనులు శరవేగంగా కొనసాగేందుకు ఆత్మకూరు నుంచి నంద్యాల వరకు ఇటూ కేజిఎస్ గార్డెన్ నుంచి సంగమేశ్వరం వరకు కల్వకుర్తి జాతీయ రహదారి పనులను చేపట్టనున్నారు. ఈ పనులు త్వరగా పూర్తి అవుతే తిరుపతికి అతి త్వరగా వెళ్లే విదంగా జాతీయ రహదారి పనులను కొనసాగిస్తున్నారు. మరో వైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు నుంచి అమరావతి వెళ్లేందుకు 90శాతం పనులు పూర్తయి చిన్న చిన్న పనులు ఉన్నాయి. రెండు సంవత్సరాల లోపు ఈ జాతీయ రహదారి పనులను కర్నూలు అమరావతి వరకు కొనసాగించారు. మరో రెండు సంవత్సరాలలో నంద్యాల నుంచి కల్వకుర్తి వరకు రెండు రాష్ట్రాల మద్యలో ఆరు లైన్ల జాతీయ రహదారిని పనులను శరవేగంగా కొనసాగిస్తే రెండు తెలుగు రాష్ట్రాలలో రవాణసౌకర్యం పెద్దఎత్తున్న కొనసాగించే విదంగా అభివృద్ది జరగనుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సౌకర్యార్థం కోసం జాతీయ రహదారులు ఏర్పాటు చేసి అతి త్వరలోనే గమ్య స్థానాలను చేరుకోవాలనే లక్ష్యంతో జాతీయ రహదారి పనులు చేపట్టారు.



## ప్రధానమంత్రి పర్యటనను.. విజయవంతం చేయాలి

: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, అక్టోబర్ 03, ప్రభాతవార్త :**
ఈనెల 16వ తేదీన ప్రధానమంత్రి జిల్లాలో పర్యటించనున్నట్లు ప్రాథమికంగా సమాచారం అందిన నేపథ్యంలో ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం అయ్యేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రధానమంత్రి ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించి ఇంకా అధికారికంగా షెడ్యూల్ విడుదల కాలేదన్నారు..అయితే ప్రాథమికంగా సమాచారం అందిందని, పర్యటన కు సంబంధించి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ప్రధానమంత్రి తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి జిల్లాకు రానున్నారని తెలిపారు. నగరంలో ప్రధానమంత్రి 4 వేల మందితో సమావేశం ఉంటుందని, రైతు బజార్ సర్కిల్ నుంచి నంద్యాల చెక్ పోస్ట్ వరకు రోడ్ షో నిర్వహిస్తున్నందున అందుకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. నగరంలో సుందరీకరణ, పారిశుధ్యం, రోడ్ల మరమ్మతులు, అవసరం ఉన్న వీధి లైట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ ను ఆదేశించారు. వీవీఐపీ ప్రయాణించే రూట్ లో బ్యారికేడింగ్, హెలిపాడ్ ల నిర్మాణంపై ఆర్ అండ్ బి ఎస్ ఈ తో చర్చించారు. మీటింగ్ ప్రాంతంలో లెవెలింగ్, ఎగ్జిట్, ఎంట్రీ తదితర ఏర్పాట్లు చేయాలని, మెడికల్ క్యాంప్, హై స్పీడ్ ఇంటర్నెట్ తదితర ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కాన్వాయ్, ఫుడ్ అరేంజ్మెంట్స్, వీఐపీ లకు వసతి, కంట్రోల్ రూమ్ తదితర ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

– కేశవ రామచంద్ర ఆంజనేయస్వామి దేవాలయ చైర్మన్‌గా టేకూరి రామసుబ్బమ్మ ప్రమాణస్వీకారం




**పాములపాడు రూరల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** పాములపాడు మండలం వేంపెంట గ్రామంలో శ్రీకేశవ రామచంద్ర ఆంజనేయస్వామి దేవాలయ చైర్మన్‌గా టేకూరి రామసుబ్బమ్మ ప్రమాణ స్వీకారానికి నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ముఖ్య అతిథులుగా హాజరయి ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబ నాయుడు అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తున్నారని దేవాలయాలకు కూడ ప్రత్యేక అభివృద్ధికి చూపుతారన్నారు. పెన్షన్లు, డిఎస్సీ, ఉచిత బస్సు చ అన్నదాత సుఖీభవ, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తు మరో పక్క గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు గ్రామాల అభివృద్ధికి కూడ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రానున్న లోకల్‌బాడీ ఎన్నికల్లో టిడిపి పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. ఈకార్యక్రమంలో దేవాదాయ ఈవో వెంకటరమణ, తహశీల్దార్ సుభద్రమ్మ, ఎంపీడిఓ చంద్రశేఖర్, టిడిపి మండల కన్వీనర్లు మాంద్ర సరేంద్రనాథ్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, పి మహేశ్వర్‌రెడ్డి, సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షులు టేకూరి నాగేశ్వర్‌రావు, సొసైటి చైర్మన్‌లు లక్ష్మీకాంతరెడ్డి, గోవింద్, సర్పంచ్ మాణిక్యమ్మ, టిడిపి మండల నాయకులు హరినాధ్‌రెడ్డి, చంద్రశేఖర్, ఆదిరెడ్డి, శివశంకర్ స్వామి, రమణారెడ్డి, మోహన్ గౌడ్, లెనిన్ బాబు, లింగేష్ గౌడ్, వినయ్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## మహానందిలో ముగిసిన దసరా ఉత్సవాలు.

– ఆకట్టుకున్న నృత్యాలు



**మహానంది, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** మహానంది క్షేత్రంలో 11 రోజుల పాటు జరిగిన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం పూర్ణాహుతితో ముగిశాయి. ఆలయంలో వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర్‌శర్మ, శాంత రామ్‌బట్, హనుమంతుశర్మ, ఋత్వికులు భక్తిశ్రద్ధలతో ప్రత్యే దసరా పూజలు నిర్వహించారు. యాగశాల మంటపంలో ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి చేత యాగాలు, హోమాలు నిర్వహించారు. పూర్ణాహుతి జరిపారు. సాయంకాలంలో స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపారు. మహానంది సమీపంలో ఈశ్వర్‌నగర్, కాలనీలో జమ్మిజట్టు వద్దకు ఉత్సవమూర్తులను మేళతాళాలతో తీసుకువచ్చి గ్రామోత్సవం జరిపారు. ఆలయ సూపరింటెండెంట్ శశిధర్‌రెడ్డి, నీల కంఠేశ్వరరాజు, సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్య భక్తులు పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న దసరా వేషధారణలు :** మహానందిలో జరిగిన విజయదశమి వేడుకల్లో భాగంగా గ్రామానికి చెందిన యువకులు దసరా వేషాలు వేశారు. ఆలయం ముందు భాగంలో శక్తి, భద్రకాళి, మహిషాసురమర్ధిని ఆలంకరణలతో నృత్యాలను చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైకుంఠం జ్యోతి, శివప్రసాద్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసిన కూటమి నాయకులు

– సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి

**దేవనకొండ, అక్టోబరు 3, ప్రభాతవార్త;** తెలుగుదేశం పార్టీ ఆలూరు ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ దంపతులను గురువారం దేవనకొండ జనసేన నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. దేవనకొండ మండలంలో నెలకొన్న సమస్యలపై వివరించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వారు సానుకూలంగా స్పందించారన్నారు. భవిష్యత్‌లో ఆలూరు నియోజకవర్గంలో జనసేన, టీడీపీ, బీజేపీ కూటమిని కలుపుకుని ఆలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని, అందరూ కలిసికట్టుగా పని చేయాలని టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి జనసేన నాయకులు, కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రిటైర్డ్ హెచ్‌ఎం కటిక ఉచ్చీరప్ప, మాజీ సైనికులు బభసాల రామాంజనేయులు, వడ్డే గోవిందు, వీర మహిళ విభాగం సరోజమ్మ, మక్బూబల్‌బాషా, సిల్వర్ సతీష్, తిమ్మప్ప, వడ్డే ధర్మతేజ, రమేష్, బాలు, నరేష్, బ్రహ్మానంద, రవి, సుధాకర్, కటిక కృష్ణంజి, మహేష్, శివ, మహిళలు పాల్గొన్నారు.

## శమీవృక్షం వద్ద పూజాకార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఏ బైరెడ్డి రాజశేఖరరెడ్డి



**పగిడ్యాల, అక్టోబరు 3, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం మాజీ ఎంఎల్‌ఏ, ఉమ్మడి కర్నూలు జిల్లా టిడిపి మాజీ అధ్యక్షుడు మాజీ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బైరెడ్డి రాజశేఖరరెడ్డి స్వగ్రామమైన ముచ్చుమర్రిలో దసరా పండుగ భక్తి శ్రద్ధలతో ప్రజలు చేశారు. పండుగను పురస్కరించుకుని గురువారం బైరెడ్డి రాజశేఖరరెడ్డి శమీవృక్షంవద్ద పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు. పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ ఆధ్వర్యంలో బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా అమ్మవారి పల్లకీసేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. బైరెడ్డి రాజశేఖరరెడ్డి సోదరుడు ప్రముఖ పారిశ్రామికవేత్త బైరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, గ్రామ పెద్దలు కాటం వెంకటరామిరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ కాళికామాత ఆలయంలో కౌమర పూజ, నవదుర్గల ప్రదర్శన



**ఆళ్లగడ్డ, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** ఆళ్లగడ్డ విశ్వరూపనగర్‌లోని శ్రీశ్రీశ్రీ కాళికామాత ఆలయంలో విజయదశమి సందర్భంగా ఉదయం ప్రధాన అర్చకులు విల్లనూరు చంద్రశేఖర్ ఆచార్యులు, లోకేష్ ఆచారిలు అభిషేకం చేసి అమ్మవారిని పటు వస్త్రాలతో విజయలక్ష్మీగా అలంకరించారు. అమ్మవారు విజయ లక్ష్మీదేవిగా భక్తులకు దర్శన మిచ్చారు. సాయంత్రం మేళతాళాల మధ్య అంగరంగవైభవంగా విశ్వబ్రహ్మణ యువజన సంఘం ఆధ్వర్యంలో షమి దర్శనం నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు మహిళా కమిటీ ఆధ్వర్యంలో కౌమర పూజలు నిర్వహించారు. రాత్రి చిన్నారుల నవదుర్గల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ సాంస్కృతిక కార్యక్రమల మధ్య అమ్మవారి గ్రామోత్సవం ప్రధాన వీధుల గుండా నాలుగురోడ్ల కూడలి వరకు నిర్వహించారు. గ్రామోత్సవంలో మైదుకూరు రమేష్ కోలాట బృందం వారి కోలాటం తిలకించి ప్రజలు మంత్రముగ్దులయ్యారు. శుక్రవారం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అమ్మవారిని పట్టణవీధుల గుండా వసంతోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం మహానివేదన అన్నప్రసాద వితరణ కార్యక్రమంతో దసరా ఉత్సవాలు ముగిశాయి. ఈకార్య క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు, యువజన సంఘ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బోధనా నైపుణ్యాలతో నవ సమాజం నిర్మించండి

– వెబెక్స్ సమావేశంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సె క్రెటరీ కోన శశిధర్



**కర్నూలు విద్య, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** బోధన నైపుణ్యాలతో విద్యను అందించాలని, శాస్త్రీయ దృక్పదం, సాంకేతిక పరిజ్ఞానంతో పాటు విలువలను బోధించి నవసమాజాన్ని నిరి ్మంచాలని వెబెక్స్ ద్వారా విద్యాశాఖ ప్రిన్సిపల్ సె క్రెటరీ కోన శశిధర్, విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు, సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు ఇతర రాష్ట్రస్థాయి అధికారులు మాట్లాడారు. మెగా డిఎస్సీ–2025కు ఎంపికైన ఉపాధ్యాయుల ఇండక్షన్ ట్రైనింగ్ శుక్రవారం నన్నూరు సమీపంలోని రాఘవేంద్ర బిఈడి కళాశాలలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని మన కర్తవ్యం అక్షరాస్యులుగా మార్చడం ఒక్కటే కాదని చైతన్యవంతమైన సమాజాన్ని నిర్మించాలన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి శ్యామ్యూల్‌పాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో కనివిని ఎరగని రీతిలో మన జిల్లా పోస్టులుమంజూరయ్యాయని ఉన్నతాధికారుల అదేశాలతో దాదాపు అన్ని పోస్టులు నియమాకాలు చేయగలిగామని ఇక తక్షణ కర్తవ్యం విద్యారంగంలో మన జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రధమస్థాయిలో నిలబెట్టేందుకు కృషిచేయాలని కోరారు. ఈశిక్షణా తరగతుల్లో జిల్లావ్యాప్తంగా మండల విద్యాధికారులు, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్‌లు పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థికి హెచ్‌ఎం చేయూత..



**కోసిగి, అక్టోబరు 3, ప్రభాతవార్త :** కోసిగికి చెందిన ముకుంద కృష్ణమూర్తి కుమార్తె అయిన ముకుంద సునీత అనే పూర్వపు విద్యార్థినికి పాఠశాల హెచ్‌ఎం పరిమళదేవి తనవంతు చేయూత అందించింది.. బాలికల ఉన్నత పాఠశాలలో గత 2020లో పదో తరగతిలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించి ఇటీవల జరిగిన నీట్ పరీక్షలో 494 మార్కులు సాధించి కడప రిమ్స్ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటును సాధించింది.. ఇందుకు గానూ శుక్రవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో సునీతకు స్టెతస్కోప్, బుక్కు డిటెక్షన్ బాక్సును అందించి మెడిసిన్‌లో మంచి ఉత్తీర్ణత సాధించి కన్నవారికి మాతృ గ్రామానికి, ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకురావాలని కోరారు. పాఠశాలు ఉపాధ్యాయులు పిడి ఖలీల్ అహ్మద్, రమణకుమార్ ముకుంద కృష్ణమూర్తి, పాల్గొన్నారు..

## ఘనంగా దసరా ఉత్సవాలు



**కోవెలకుంట్ల, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** కోవెలకుంట్ల పట్టణంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా చివరిరోజున దసరాపండుగను పురస్కరించుకుని అన్ని శక్తి ఆలయాల్లో మహిళలు, పురుషులు భారీ సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. 9రోజుల పాటు వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంతో పాటు మారెమ్మ, అంకాళమ్మ గుడులలో అనునిత్యం పూజలు నిర్వహించారు. శుక్రవారం మారెమ్మ దేవాలయంలో ఉత్సవవిగ్రహాన్ని రథం మీద ఉంచి వసంతోత్సవం నిర్వహించారు.అలాగే ఆర్యవైశ్యులు వాసవీ కన్యకాపరమేశ్వరి ఉత్సవ విగ్రహాన్నిపట్టణ పురవీధుల గుండా ఊరేగిస్తూ వసంతోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకలు చిక్కెపల్లిప్రసాదరెడ్డి, ఉపసర్పంచ్ బిపిఆర్.సూర్యనారాయణరెడ్డి, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్‌టి-సూపర్‌సేవింగ్స్‌పై అవగాహన



**రుద్రవరం, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** మండలంలో వ్యవసాయ,అనుబంధశాఖలు, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ల ఆధ్వర్యంలో సూపర్‌జిఎస్‌టి–సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమంపై శుక్రవారం ర్యాలీ,అవగాహనసదస్సు నిర్వహించారు. మండల వ్యవసాయాధికారిణి సుమతి మాట్లాడుతూ రైతులకు అండగా కూటమి ప్రభుత్వం కీలకమైన వ్యవసాయ ఉపకరణాలు, సామాగ్రిపై జిఎస్‌టిరేట్లు భారీగా తగ్గించారని తెలిపారు. వ్యవసాయ పరికరాలైనటువంటి ట్రాక్టర్లు, డీజిల్‌ఇంజన్లు ,టైర్లు, కీలక విడిభాగాల పైన గతంలో ఉన్నటువంటి 18శాతం జిఎస్‌టి 5శాతానికి తగ్గించారన్నారు. స్ప్రింక్లర్లు,డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, చేతిపంపులు వంటి పలురకాల పరికరాలపై గతంలో ఉన్న 12శాతం పన్నును ఐదుశాతానికి తగ్గించారన్నారు. బయోఫెస్టిసైడ్స్ సూక్ష్మపోషకాలు, ఇతర రసాయనాలపై భారీగా జిఎస్‌టి తగ్గిందని తెలిపారు. ఇంచార్జి ఎంపిడిఓ సుబ్రమణ్యం, ఉద్యానవనఅధికారి దస్తగిరి, పిఆర్‌ఎఇ కమాల్ ,తెలుగుదేశంపార్టీ మండల కన్వీనర్లు లింగంరంగనాయకులు,మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి అల్లాడి చంద్రశేఖర్‌యాదవ్, మండల జనరల్ సెక్రటరీ భూమిరెడ్డివెంకటక్రిష్ణారెడ్డి, వ్యవసాయవిస్తరణాధికారులు రాజు, పహిమాతబస్సుమ్,రైతు సేవా కేంద్రాల సిబ్బంది, గ్రామరైతులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంతోత్సవం-గ్రామోత్సవం

– వసంతోత్సవంలో రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్న భక్తులు



**గడివేముల, అక్టోబరు 3, ప్రభాతవార్త;** దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మండలకేంద్రమైన గడివేములలో ఆర్యవైశ్యుల కుల దైవం శ్రీమత్ కన్యకా పరమేశ్వరి అమ్మవారి వసంతోత్సవ కార్యక్రమం శుక్రవారంనాడు ఘనంగా జరిగింది. ఉదయం అర్చకులు వసంతలక్ష్మి అమ్మవారిని ఆలయంలో ప్రత్యేకంగా అలంకరించి పల్లకిలో కొలువుదీర్చి ఊరేగింపుగా గ్రామ పురవీధుల్లో వసంతోత్సవం నిర్వహించారు. దారి పొడవునా ఆర్యవైశ్య కుటుంబం ఇళ్ల వద్ద వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి కాయ కర్పూరం సమర్పించి అమ్మవారి ఖడ్గాలు చదివి భక్తిని చాటుకున్నారు. ఆర్యవైశ్య సోదర సోదరీమణులు, యువతీ, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా వసంతోత్సవంలో పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొంతల మధుసూదనగుప్తా, గడివేముల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఉదయగిరి శివయ్య, కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్యనిర్వాహక మండలి సభ్యులుగా ఆర్.పురుషోత్తంరెడ్డి

– ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని, పెద్దాయన వై.సీతారామిరెడ్డిలను సన్మానించిన ఆర్.పురుషోత్తంరెడ్డి



**మంత్రాలయం, అక్టోబరు03, ప్రభాతవార్త;** మంత్రాలయం నియోజకవర్గ ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యనిర్వాహక మండలి సభ్యులు ఆర్.పురుషోత్తంరెడ్డికి అవకాశం కల్పించారు. శుక్రవారం మండలంలోని రాంపురం గ్రామంలో పెద్దాయన వై.సీతారామిరెడ్డి, ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డిలకు పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. పెద్దాయన వై.సీతారామిరెడ్డి, వైఎస్సార్సీపీ నేతలు వై.ప్రదీప్‌రెడ్డి, వై.ధరణిరెడ్డిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డిని గెలిపించుకుని మంత్రిని చేసుకునేందుకు తమవంతు కృషి చేస్తామని ఆర్.పురుషోత్తంరెడ్డి హామీ ఇచ్చారు. వైఎస్సార్సీపీ మండలాధ్యక్షులు భీమారెడ్డి, రామ్ మోహన్‌రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ఈరన్న, జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి గజేంద్రరెడ్డి, మంత్రాలయం నాయకులు లక్ష్మినారాయణరెడ్డి, జెడ్పీటీసీ జాంముకయ్య, జిల్లా యూత్ కార్యదర్శి శివరామ్‌రెడ్డి, సర్పంచులు రామాంజినేయులు, చంద్రశేఖర్, మాజీ వీఆర్వో రామలింగారెడ్డి, మాజీ ఉరుకుంద ఈరన్నస్వామి బోర్డు మెంబర్ విజేంద్రరెడ్డి, మండల్ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మయ్య, వలంటీర్లు విభాగం నియోజకవర్గ కన్వీనర్ జాము వీరేష్ పాల్గొన్నారు.

## మొబైల్ ఫోన్ స్టిక్కర్స్‌ను విడుదల చేసిన వైకుంఠం దంపతులు



**దేవనకొండ, అక్టోబరు03, ప్రభాతవార్త;** ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, టీడీపీ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ స్వగృహంలో శుక్రవారం దేవనకొండ టీడీపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్‌ల ఫోటోల మొబైల్ ఫోన్ స్టిక్కర్స్‌ను విడుదల చేయించారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ మండల టీడీపీ కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, మల్లికార్జునగౌడ్, రాజశేఖర్‌గౌడ్, నాగరాజుగౌడ్, విజయ్‌కుమార్, శివన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకుంఠం జ్యోతి, శివప్రసాద్ దంపతుల ఫోన్ స్టిక్కర్స్‌ను విడుదల చేయించడం సంతోషంగా ఉందని చెప్పారు. వారి హయాంలో గ్రామస్థాయిలో టీడీపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

## కరెంటు కోతలతో మండలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు

**పాములపాడు రూరల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** పాములపాడు మండలంలో శుక్రవారం కరెంటుతో కోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4.30 వరకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్‌శాఖ అధికారులు కరెంటు కోతలు విధించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దసరా పండుగకు వచ్చిన బంధువులు, విద్యార్థులు సెల్‌చార్జీలు అయిపో వివిధ రకాల సేవలకు అటంకం కలిగింది. కరివేన సబ్‌స్టేషన్ పరిధిలో భానుముక్కల గ్రామానికి గత 15 రోజుల నుండి విద్యుత్ కోతలు అధికంగా విధించడం ద్వారా గ్రామసు ్థలు తీవ్ర అందోళనచెందుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి విదు ్యత్‌కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## గ్రామ సింహాల బారీన నుండి రక్షింపబడిన కృష్ణజింక



**ఉయ్యలవాడ, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉయ్యలవాడ గ్రామంలో మంగళవారం ఉదయం పొలాల్లో ఉన్న జింకను కొన్నిగ్రామ సింహాలు వెంటపడి వెంబడించడంతో అది ప్రాణపాయంతో తప్పించుకొని గ్రామానికి దగ్గరలో ఉన్న గుంపుగా ఉండే గడ్డిలోని ఊబిలో ఇరుక్కుపోయింది. అటుగా వెళ్తున్న బాటసారులు గుర్తించి గ్రామసింహాలను తరమడం జరిగింది. ఊబిలో ఇరుక్కుపోయిన కృష్ణజింక ఎంతసేపటికి బయటకు రాకపోవడంతో అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగింది. అధికారులు ఆప్ర దేశానికి చేరుకున్న విఆర్వో చెన్నయ్య, కానిస్టేబుల్ బుచ్చన్న, ఫారెస్టు అధికారులకు సమాచారం ఇవ్వగా ఫారెస్టు అదికారులు స్పందించి ఉయ్యలవాడ పోలీస్‌స్టేషన్‌లో ఉన్న జింకను బనగానపల్లె ఫారెస్టు అధికారి ఎస్ మగ్బూల్ పరిశీలించి అది కృష్ణ జింకగా నిర్ధారించడం జరిగింది. ఆ జింకను ఏహెచ్‌ఎం వైద్యుడు బాలసుబ్బయ్య కు చూపించగా అది ఆరోగ్యంగా ఉందని వైద్యుడు నిర్ధారించాడు, కృష్ణజింకను ఊబి నుంచి రక్షించిన ఉయ్యలవాడ గ్రామానికి వగ్గూరు వెంకటేశ్వర్లును పోలీస్‌సిబ్బంది ప్రశంసించారు.ఏఎస్ఐ ప్రతాపరెడ్డి, కానిస్టేబుల్స్ బుచ్చన్న, సుబ్బయ్య, సుబ్బారెడ్డి, ఫారెస్టు గార్డు షంషావలి, విలేఖరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు కోతకు గురైన రోడ్డు



**పెద్దకడబూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల కేంద్రమైన పెద్దకడబూరు శివారాల్లో ఉన్న వంకకు భారీగా వరద రావడంతో పెద్ద బావి దగ్గర నుండి 76 కాలువ కింద ఉండే పొలాలకు వెళ్లే ప్రధాన రోడ్డు భారీగా కోతకు గురికావడంతో రైతులు పొలాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఈ రోడ్డు వెంబడి దాదాపు 350 మంది రైతుల వెళ్లుతూ వస్తూ ఉంటారు మంగళవారం కోత గురైన రోడ్డును రైతులు పరిశీలించారు ఈ సందర్భంగా రైతులు ముక్కరన్న మల్లికార్జున మొండి నరసింహులు దావీదు గజ్జన్న నాగేంద్ర వీరనాగప్ప కోరి నరసింహులు నరసప్ప తదితరులు మాట్లాడుతూ రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కోతకు గురైన రోడ్డును తక్షణమే మర్మతులు చేయించాలని సంబంధిత అధికారులను కోరారు ఈ రోడ్డు వెంబడి వందలాది మంది రైతులు పొలాలకు వెళ్తుంటారని అలాగే మల్కాపురం కూడా వెళ్తుంటారని వారు గుర్తు చేశారు మరి ముఖ్యంగా రైతులు మందులు ,ఎరువులను పొలాలకు తీసుకెళ్ళేందుకు అలాగే పంటను ఇంటికి తెచ్చుకొనందుకు ఇబ్బందులు పడుతున్నారని తక్షణ కోతకు గురైన రోడ్డుకు మరమ్మతులు చేయించి రైతుల సమస్యను పరిష్కరించాలని ఇన్చార్జి ఎంపీడీవో జయరాముడు కు రైతులు వినతి పత్రం అందజేశారు.

## పార్టీకోసం కష్టపడే వారికి తగిన గుర్తింపు



**చాగలమర్రి, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** వైకాపా పార్టీకోసం అహర్నిశలు కష్టపడే వారికి తప్పక గుర్తింపు ఉంటుందని వైకాపా మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, ఉపసర్పంచ్ సోహేల్‌లు తెలియజేశారు. చాగలమర్రి పట్టణానికి చెందిన వైకాపా రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి బాబులాల్‌ను రాష్ట్ర నిర్వాహకమండలి సభ్యులుగా పార్టీ అధిష్టానం నియమించింది. దీంతో చాగలమర్రి పట్టణంలోని వైకాపా కార్యాలయంలో వైకాప నాయకులు,కార్యకర్తలు బాబులాల్ అభిమానులు కేక్‌కట్‌చేసి బాణాసంచా పేల్చి భారీగా సంబరాలు జరుపుకొన్నారు. వైకాపా నాయకులు చక్రంబీడి షబ్బీర్, గణేష్‌రెడ్డి, వెంకరటమణ, గేట్లమాబు, కాదర్‌బాష, ఆర్ఎస్.రమణ, రమణారెడ్డి, ఫ్రూట్స్ షేక్షా, బ్రహ్మయ్య, శ్రీనివాసులు, నారా ఓబులేసు, షఫీ, బాబు, ప్రచారకార్యదర్శి పెయింటర్‌రఫీ, ఇస్మాయిల్, పాల్గొన్నారు.

## పట్టణంలోని సామాజిక ఆర్యోగ కేంద్రాన్ని అకస్మిక తనిఖీ



**నందికొట్కూరు, అక్టోబరు 3,ప్రభాతవార్త :** పట్టణంలోని సామాజిక అరోగ్య కేంద్రాన్ని(ప్రభుత్వ వైద్యశాల) శుక్రవారం జిల్లా కో–ఆర్డీనేటర్ ఆఫ్ హాస్పటల్స్ సర్వీసెస్ డాక్టర్. ఓ లలిత అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఓపి కేంద్రాన్ని, ఎక్స్రే రే విభాగమును పరిశీలించి ఆస్పత్రికి రోగుల సంఖ్య గణనీయంగా ఉండడంతో చికిత్స నిమిత్తం వచ్చిన వారిపట్ల అప్రమత్తంగా ఉండి సమయపాలన పాటిస్తూ వారికి మంచి చికిత్సలు అంధించాలని సిబ్బందికి సూచించారు. రికార్డులను, అటెండెన్స్ రిజిష్టరును, పరిసరాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేస్తూ ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను వైద్యాధికారి డాక్టర్.జక్కి అక్సానీ అడిగి తెలుసుకున్నారు.

## మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో గోవులకు ప్రమాదం



**నందికొట్కూరు,అక్టోబరు 3,ప్రభాతవార్త:** మున్సి పల్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన చెత్తకుండి గోవులకు ప్రమాదకరంగా మారింది. మున్సి పల్ కార్యాలయం గేటుకు అత్యంత సమీపంలో పలు పండ్ల దుకాణాలు,హోటళ్ళు ఉన్నాయి. అయితే దుకాణాలదారులు, హోటళ్ళ వారు చెత్తచెదారాన్ని తెచ్చి ఇక్కడ వేస్తుంటారు. ఇందులో అధిక శాతం ప్లాస్టిక్ కవర్లు, పేపర్లు ఉండడం వలన అవి తింటున్న గోవులు ప్రమాదానికి గురి అవుతున్నాయి.పట్టణంలో విచ్చల విడిగా ప్లాస్టిక్ కవర్లు అమ్మకాలు జరుగుతున్న వాటిని పట్టించుకునే వారు లేరనే విమర్శలు వినిపిస్తున్నాయి. మున్సి పల్ కార్యాలయం ముందు చెత్తకుండిలో చెత్తచెదారం కుళ్ళిన పండ్లు అన్ని తెచ్చి అక్కడ వేయడంతో పారిశుధ్యం లోపించి ధుర్గంద భరితంగా మారి చెడువాసన వస్తుండగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. హౌసింగ్‌బోర్డు, కాలేజీ రోడ్డు, పోలీసులైన్, పలు కాలనీలలో చెత్తకుండీలు నిండి కిందపడిపోయి అపరిశుభ్రంగా మారుతున్నాయని, పట్టణంలోని ఇప్పటికే పలుకాలనీలో ప్రజలు డెంగ్యూ, విషజ్వరాల బారిన పడ్డారని ఇప్పటికైన మున్సి పల్ అధికారులు స్పంధించి పారిశుధ్యంపై దృష్టిసారించాలని స్తానికులు కోరారు. గోవులు నిత్యం రోడ్లపై తిరుగుతు ప్లాస్టిక్ కవర్లను తింటున్నాయని, మున్సి పల్ అధికారులు గోవులను గుర్తించి వాటిని రోడ్లపైకి వదలకుండా యజమానులపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో గోశాలలకు తరలించేదుకు చర్యలు తీసుకోవాలని పాదచారులు, వాహనాదారులు డిమాండ్ చేశారు.

## పిహెచ్ సిలలో పనిచేస్తున్న వైద్యుల సమస్యలు పరిష్కరించాలి




**ఆళ్లగడ్డ, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యులు విధులకు హాజరవుతూ సాధారణ సేవలు బహిస్కరణ చేస్తు గత వారం రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని నిరసన తెలుపుతున్న వైద్యుల సమస్యలు పరిష్కరించాలని వారికి మద్దతుగా శుక్రవారం అహోబిలం ప్రాధమిక ఆరోగ్యకేంద్ర పారా మెడికల్ సిబ్బంది నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో టౌం బౌండ్ ప్రమోషన్‌లు ట్రైబల్ ఆరోగ్య కే ంద్రంలో పనిచేస్తున్న ట్రైబల్ అలవెన్సు సౌకర్యాలు ఇన్ సర్వీసులో పోస్టుగ్రాడ్యుయేషన్ సీట్ల కోటా తగ్గింపుకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన 99 ఉత్తర్వులను రద్దుచేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న నోషనల్ ఇంక్రిమెట్ల పునరుద్దరణ మొదలగు న్యాయమైన సమస్యలను డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని కోరారు. కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ సుగుణ, డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ అఫీసర్ వెంకటరమణ, ల్యాబ్ టెక్నిషియన్ అనిల్, స్టాప్ నర్సు యశోద, ఫార్మసీ అఫీసర్ వాసవి, ఆరోగ్యసిబ్బంది లక్ష్మీ కళ పాల్గొన్నారు.

## రీ సర్వేతో భూ సమస్యల పరిష్కారం




**కొత్తపల్లె, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** రైతులకు రీ సర్వే ద్వారా భూముల సమస్యలు పరిష్కారం అవుతాయని తహశీల్దార్ ఉమా రాణి అన్నారు. ఆమె శుక్రవారం మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామంలో సర్పంచ్ షేక్ నాజియా ఆధ్వర్యంలో గువ్వలకుంట్ల గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో తహశీల్దార్ భూమి పూజ చేసి రీ సర్వే ప్రారంభించారు. ముందుగా భూ సర్వేపై రైతులకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రైతులకు పలు సమస్యలున్నాయని వాటి పరిషా ్కరానికి ఈభూ సర్వే ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రైతులందరు సర్వే టీములు కొలతలు వేసే రోజు పొలాలకు వెళ్ళి తమ వద్ద ఉన్న పట్టాదారు పాసుపుస్తకాలు, లింకు డాక్యుమెంట్లు, రిజిస్ట్రేషన్ స్టా ంపులు అధికారులకు ఇవ్వాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన సర్వే పూర్తిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ పెద్దన్న, డిప్యూటి ఇన్‌స్పెక్టర్ అఫ్ సర్వేయర్ రవీం ద్రపాల్, మండల సర్వేరు రాజశేఖర్, నాగంపల్లి సొసైటి చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, టిడిపి మాజీ మండల కన్వీనర్ టిడిపి నాయకులు పోత నారాయణరెడ్డి, జానకి రాముడు, రామిరెడ్డి, శివారెడ్డి, గ్రామపెద్దలు రామలింగారెడ్డి, రహంతుల్లా, విఆర్వోలు అశోక్, శేఖర్, రామసుబ్బయ్య పాల్గొన్నారు.

## 35.బొల్లవరంలో రీ సర్వే ర్యాలీ గ్రామ సభ

**జూపాడుబంగ్లా, అక్టోబరు 3,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రీసర్వే ప్రాజెక్టు మూడవ దశలో భాగంగా మండల పరిధిలోని 35.బొల్లవరం గ్రామంలో తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్ ఆధ్వర్యంలో తాటిపాడు గ్రామంలో రీసర్వేపై ర్యాలీ మరియు గ్రామసభ ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించారు, శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడుతు రీసర్వే విషయంలో వచ్చే అనుమానాలు సందేహాలు అపోహాలు తీర్చడానికి రీసర్వే గ్రామసభ నిర్వహించడమైందని, రైతులు సర్వేకు తప్పని సరిగా తమ వద్ద గల రిజిష్టర్ డాక్యుమెంట్లు, పట్టాదారు పాసు పుస్తకాలు, డీ.పట్టా,1బి, అడంగల్ రెండు పాస్‌పోర్ట్ సైజ్ పోటోలతో హాజరై సాగు చేసే భూముల యొక్క ఖచ్చితమైన హద్దులు చూపించి సర్వేపించుకుంటే చాల వరకు భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తహసీల్దార్ తెలిపారు. 35..బొల్లవరం గ్రామంలో మొత్తం విస్తీర్ణం 2766.59ఎకరాలు, మొత్తం ఖాతాలు 933, సర్వే నెంబర్లు 442 ఉన్నట్లు ఆయన తెలిపారు. రీసర్వే టీం వచ్చినప్పుడు రైతులు అందరు పాల్గొని రీసర్వే సక్రమంగా జరిగేలా సహారించాలన్నారు. గ్రామసభకు రీసర్వే డిప్యూటి తహసిల్దార్ జి.నాగన్న, మండల సర్వేయర్ డి.అతీఫ్, సహాయ గణాంక అధికారి హనుమంతు, వీఆర్వో డి.బాలకృష్ణ, గ్రామ సర్వేయర్లు వెంకటకృష్ణ, తరుణ్, బాలుడు, ఇందిరా, టిడిపి నాయకులు శ్రీనివాసగౌడ్, లక్ష్మన్నగౌడ్, వీరారెడ్డి, బాలిరెడ్డి, గ్రామ రెవెన్యూ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.



# ఎస్సీ, ఎస్టీ బాధితులకు పరిహారం త్వరగా ఇవ్వండి

**: ప్రతి నెల ఖచ్చితంగా సివిల్ రైట్ డే నిర్వహించాలిజిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**




**కర్నూలు, అక్టోబర్ 03, ప్రభాతవార్త :** జిల్లాలో ఎస్సీ, ఎస్టీ బాధిత కుటుంబాలకు త్వరితగతిన పరిహారం మంజూరు చేయాలని, ప్రతి నెల సివిల్ రైట్ డే ను ఖచ్చితంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలు సంబంధిత జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ 2013 నుండి 2025 వరకు పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను సమీక్షించారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. హత్య కేసుల బాధితులకు ఇంటి స్థలం, ఉద్యోగం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని, పరిహారానికి సంబంధించిన పెండింగ్ ప్రతిపాదనలు ఆలస్యం లేకుండా పంపాలని కలెక్టర్ సబ్ కలెక్టర్లు, ఆర్డీవోలను ఆదేశించారు. అలాగే అవసరమైన చోట శ్మశానవాటికల ప్రతిపాదనలు నెలలోపు సమర్పించాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కింద వినియోగించిన నిధుల వివరాలు కూడా ఇవ్వాలని ఆదేశించారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు సమయంలో వాస్తవాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. డివిఎంసీ సభ్యులు ప్రస్తావించిన సాంఘిక సంక్షేమ భవన మరమ్మతులకు 25 లక్షల రూపాయల నిధులు కేటాయిస్తానని ప్రకటించారు. ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ బీసీ యాక్ట్ సరైన అమలు జరగాలని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కింద ఎంత ఖర్చు చేశామో ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. డివిఎంసీ సభ్యులు ప్రస్తావించిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించామని తెలిపారు. సమావేశంలో కర్నూలు ఆర్డీవో సందీప్, సాంఘిక సంక్షేమ అధికారి రాధిక, డివిఎంసీ సభ్యులు సురేంద్ర, రవికుమార్, సురేష్, వెంకట నాగరాజు యాదవ్, మాలతి, మద్దిలేటి, కురువ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను గుర్తించడంలో జాప్యం ఎందుకు..?

**: సిబ్బంది పై అసహనం .. : నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్.**

**కర్నూల్ కార్పొరేషన్. అక్టోబర్ 3.ప్రభాతవార్త :** నగరంలోని ప్రతి సచివాలయ పరిధిలో ప్లానింగ్ కార్యదర్శులు, అమినిటీస్, వెల్ఫేర్ కార్యదర్శులతో కలిసి అక్రమ నిర్మాణాలను గుర్తించమని పదేపదే చెప్పున్నప్పటికీ ఎందుకు జాప్యం జరుగుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సంస్థ భవనంలో పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు, సిబ్బందితో కలిసి ఓపెన్ ఫోరం కార్యక్రమం నిర్వహించారు. పలువురు అర్జీదారులు తమ సమస్యలను వెల్లడించగా, వాటిపై చట్టపరమైన ప్రక్రియను వేగవంతం చేసి తక్షణ నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి సచివాలయ పరిధిలో సంబంధిత ప్లానింగ్ కార్యదర్శి, ఇతర కార్యదర్శుల సహాయంతో గుర్తించిన అక్రమ నిర్మాణాలపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే పనులు ఆదేశించడం జరిగిందని, ఇందులో నిర్లక్ష్యం వివరిస్తే సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చెక్‌లిస్ట్ ప్రకారం పత్రాలు ఉన్నాయా? అనే అంశాలను నిశితంగా పరిశీలించాలని సూచించారు. అందుకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలకు వెంటనే నోటీసులు జారీ చేసి, చార్జిషీట్ దాఖలు చేయాలని స్పష్టం చేశారు. అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) పథకంపై క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్, డీసీపీ వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, సిబ్బంది అనంత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆటో రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**చిప్పగిరి, అక్టోబర్ ,03, ప్రభాతవార్త :**



గురువారం గుంతకల్, ఆలూరు రహదారి మధ్యలో చిప్పగిరికి రెండు కిలోమీటర్ల దూరంలో ఆటో బోల్తా పడి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించినట్లు ఎస్ఐ ఏపీ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదోని మండలం ఆరెకల్ గ్రామానికి చెందిన గోవింద రెడ్డి గారి మహేష్ దసరా పండుగ సందర్భంగా తన కుటుంబంతో కలిసి గుంటకల్ మండలానికి చెందిన కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా చిప్పగిరికి సమీమాన రోడ్డు మధ్యలో ఉన్న గుంతలు తప్పించబోయి ఆటో బోల్తా పడిందన్నారు. ఆటోలో ఉన్న గోవింద రెడ్డి గారి మహేష్ కు తీవ్ర గాయాల అవడంతో అదే ఆటోలో గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా ప్రథమ చికిత్స చేశారని, మెరుగైన వైద్య సేవల కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాలని డాక్టర్లు తెలిపారు. గుంటకల్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే సమయానికి గోవింద్ రెడ్డి గారి మహేష్ (33 సంవత్సరాలు) మరణించినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. శుక్రవారం గోవింద్ రెడ్డి గారి మహేష్ భార్య నాగేంద్రమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఏపీ.39.టి.4432 నెంబర్ గల ఆటోను సీజ్ చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

# వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా పురుషోత్తం రెడ్డి ..!

**: అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే, మండల వైసీపీ నాయకులు**



**పెద్దకడబూరు అక్టోబర్ 3, ప్రభాతవార్త :** పెద్దకడబూరు మండల పరిధిలో కంబదహాల్ గ్రామానికి చెందిన ఆర్ పురుషోత్తం రెడ్డి వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా ఎన్నికయ్యారు మంగళవారం పురుషోత్తం రెడ్డి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితర మండల వైసిపి నాయకులు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సీతారామరెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా ఎన్నికైన పురుషోత్తమ రెడ్డిని శాలువా పూలమాలతో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సీతారాం రెడ్డి మండల వైసీపీ నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ తనకు రాష్ట్ర పదవి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి సీతారాం రెడ్డి కి సహకరించిన మండల వైసీపీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు మండలంలో వైసీపీని బలోపేతం చేసి వచ్చే 2029 ఎన్నికల్లో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించి మంత్రిగా చూడాలన్నదే తమ లక్ష్యం అని అందుకు ఇప్పటి నుండే గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు గజేంద్ర రెడ్డి చంద్రశేఖర్ ఆచారి పూజారి ఈరన్న జాము మూకయ్య రామాంజినేయులు జాము వీరేష్ తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ నాయకుడి తల్లిమృతికి నివాళ్లు

**మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**

**బనగానపల్లె, అక్టోబర్ 3, ప్రభాతవార్తః**



బనగానపల్లె పట్టణం కరెంటు ఆఫీసు కాలనీలో నివాసం ఉంటున్న యనకండ్ల గ్రామ వైసీపీ నాయకుడు బొబ్బల రాజశేఖర్‌రెడ్డి తల్లి బొబ్బల రాజమ్మ (75)అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. ఈవిషయాన్ని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అంబటి రవికుమార్‌రెడ్డి, జిల్లా వైసీపీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి వేడుకల్లో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి

**వెల్దుర్తి, అక్టోబర్3, ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలం చెరుకులపాడులోని తన స్వగృహంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి గురువారం ఆమె పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ సత్యాగ్రహం అయుధంగా చేసుకొని అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వాత ంత్ర్యం అందించిన జాతిపిత మహాత్మగాంధీ అడుగుజాడల్లో మనందరం నడుచుకోవాలన్నారు. ఆయన చేసిన సేవలను ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కంగాటి శివారెడ్డి, కంగాటి రాంమోహన్‌రెడ్డి, వెల్దుర్తి సొసైటీ మాజీ అధ్యక్షులు కంగాటి వంశీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపథకానికి ఉమ్మడి ప్రభుత్వ శ్రీకారం

**– ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ.15వేలు**

**– నంద్యాల ఎంపి బైరెడ్డిశబరి**

**నంద్యాల, అక్టోబరు 3, ప్రభాతవార్త ప్రతినిధి**

రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం సంక్షేమం దిశగా మరో అడుగు వేసిందని, ఇప్పటికే పెద్ద ఎత్తున సంక్షేమపథకాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం డ్రైవర్ల సంక్షేమం కోసం ఆటో డ్రైవర్ల సేవలో . . .పథకానికి శ్రీకారం చుట్టనున్నట్లు నంద్యాల పార్లమెంటు సభ్యురాలు, లోకసభ టిడిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డా.బైరెడ్డిశబరి తెలిపారు. శుక్రవారం ఎంపి శబరి ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రంలోని సొంత ఆటోరిక్షా, మోటార్‌క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు ప్రభుత్వం ఈపథకం ప్రతిష్టాత్మకంగా రూపొందించిందని, ఈ పథకం క్రింద అర్హులైన డ్రైవర్లకు ఏడాదికిరూ.15వేలు చొప్పున ఉమ్మడిప్రభుత్వం ఇవ్వనుందని, ఈ పథకాన్ని శనివారం ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రారంభించ నున్నారని ఎంపి వివరించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో శనివారం ఉదయం11గంటలకు జరిగే కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి వపన్‌కళ్యాణ్, మంత్రి నారాలోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ హాజరుకానున్నారన్నారు. 2.90లక్షల మందికి రూ.436కోట్లు లబ్ది చేకూరుతుందని, సొంత, ఆటో, క్యాబ్‌కలిగి వాటి ఆధారపడి జీవిస్తున్న వారి కోసం రూపొందించిన ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది లబ్దిదారులు అర్హులుగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించిందన్నారు. వీరికోసం రాష్ట్రప్రభుత్వం రూ.436కోట్లను కేటాయించిందని, ఈ నిధులను నేరుగా డ్రైవర్ల ఖాతాలో ప్రభుత్వం జమచేయ నుందని, గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు కేవలం ఏడాదికి రూ.10వేలు మాత్రమే ఇచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం గత పాలకులంటే 50శాతం అదనంగా రూ.15వేలు ఇస్తోందని, గత ప్రభుత్వం ఈపథకానికి కేవలం 2,61,516మందిని మాత్రమే అర్హులుగా గుర్తించి రూ.261.51కోట్లు వ్యయం చేసిందని, గత ప్రభుత్వంతో పోల్చుకుంటే కూటమి ప్రభుత్వంలో లబ్దిదారులు సుమారు 30వేల మంది పెరిగారన్నారు. అలాగే డ్రైవర్లకు రూ.175కోట్లు అదనంగా లబ్ది చేకూరుతోందని, ఉమ్మడిప్రభుత్వం అందిస్తున్న ఈ పథకంలో ఆటోడ్రైవర్లు 2,25,621,త్రీవీల్ ప్యాసింజర్ వాహనాల డ్రైవర్లు 38,576మంది, మోటార్ క్యాబ్‌డ్రైవర్లు 6,400 మంది ఉన్నారని ఎంపి వివరించారు. విశాఖపట్నంలో అత్యధికంగా 22,955



మంది డ్రైవర్లకు లబ్ది కలగనుందని, హామీ ఇవ్వకున్నా డ్రైవర్లకు లబ్ది చేకూరుతుందన్నారు. వాస్తవంగా చూస్తే ఆటోడ్రైవర్లకు ఏడాదికి రూ.15వేలు అనే కార్యక్రమం టిడిపి పార్టీ మేనిఫెస్టోలో చెప్పలేదని, అయితే స్త్రీశక్తి ఉచిత బస్సు అమలు నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు సాయం అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడు నాయకత్వంలోని ఉమ్మడిప్రభుత్వం ఈ పథకాన్నిప్రారంభిస్తోందన్నారు నాడు రూ.20వేలు ఉన్న గ్రీన్‌ట్యాక్స్ ను రూ.3వేలకు తగ్గించి వాహనదారులకు పెద్దమొత్తంలో ఉపశమనం కలిగించిదని, దీంతో ఆటోలు, క్యాబ్‌లపై పెద్ద ఎత్తున భారం తొలగిందని ఎంపి డా.బైరెడ్డిశబరి అన్నారు.

# 6 స్వచ్ఛ అవార్డు పంపిణీ..

**: రాష్ట్ర స్థాయి ఒకటి జిల్లాస్థాయి అవార్డులు 51**

**నంద్యాల, అక్టోబరు 1,ప్రభాతవార్తప్రతినిధి**

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన స్వచ్ఛఅలంధ్రా అవార్డ్స్ 2025లో నంద్యాల జిల్లాకు ఒక రాష్ట్రస్థాయి అవార్డు51 జిల్లా స్థాయి అవార్డులు ఈనెల 6వ తేదిన కల్టెరేట్‌లో అందించనునట్లు కలెక్టరు రాజకుమారి ఒక ప్రకటలో తెలిపారు. ఈసందర్బముగా అమె మీడియా సమవేషంలో మాట్లాడుతూ స్వరాంధ్ర స్వచ్ఛ అంధ్రా కార్యక్రయం కింద రాష్ట్రంలో తొలిసారిగా సమత్ర పరిశుబ్రత సర్వే నిర్వహించిన ద్రవ వ్యర్థాల నిర్వహణ ప్రజా ప్రదేశాల పరిశుబ్రత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదము వంట స్థిరమైన అచరణలో విశిష్టప్రతిభ కనబరచిన సంస్థలకు అవార్డులు కేటాయించారని వాటిని ఈ నెల 6వ తేదిన అందించన్నుట్లు చెప్పారు..జిల్లా వ్యాప్తంగా 24విబాగాల్లో స్వచ్ఛ అంధ్రా అవార్డుల కోసం స్వీయ మదింపు నిర్వహించగా రాష్ట్రస్థాయి బృందాలు పరిశీలించి అవార్డులను ప్రకటించాయని కలెక్టరు తెలిపారు. ఇందులో మన ఊరు మనగుడి మనబాద్యత స్వచ్ఛంద సంస్థ రాష్ట్రస్థాయి అవార్డు పొందగా జిల్లా స్థాయి లో 51అవార్డులు లబించాలయని తెలిపారు. మొత్తం వ్యవస్థను పోర్ల మరియు మొబల్ యాప్ ద్వారా పూర్తిగా డిజిటట్ విదానములో పారదర్శకంగా నిర్వహించారని కలెక్టరు



వివరించారు. ఈఅవార్డులు స్వచ్ఛ మున్సిపాల్టి స్వచ్ఛగ్రామపంచాయితీ స్వచ్ఛ పాటశాలలు స్వచ్ఛ అసుపత్రులు స్వచ్ఛయకార్యాలయాలు స్వచ్ఛ రైతుబజారులు స్వచ్ఛ బస్‌స్టేషన్‌లు స్వచ్ఛ పరిశ్రమలు వంటి విబాగాలకు ప్రకటించాకరన్నారు. ఈ నెల 6వ తేదిన నంద్యాలజిల్లా కేంద్రములో అవార్డువిజేతలకు ఘనంగా సన్మానము చేస్తునట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి జిల్లాఇంచార్జి మంత్రి ప్రజాప్రతినిదులు జిల్లా అదికారులు హాజరవుతారని తెలిపారు. జ అలాగే జిల్లాకు సంబదించిన రాష్ట్రస్థాయి విజేతలుజిల్లా స్థాయిఅవార్డులు పూర్తి వివరాలుప్రజల యస్ఎయస్ఎ పోర్టలో డౌన్‌లోడు చేసుకోవచ్చని చెప్పారు. స్వచ్ఛ గ్రీన్ అంబాసాడర్స్ క(5) జూపాడుబంగ్లా, పాణ్యం, కోవెలకుంట్ల, బనగానపల్లె ఉయ్యాలవాడ, మండలాలు ఉన్నాయి,. స్వచ్ఛ ఎన్జీవోలు(5) మహమ్మద్‌రఫీ సోషియల్ ఎన్జీఓ నంద్యాలనవ నిర్మాణ సమితి, స్వచ్ఛత బెస్ట్ వారియర్స్(5) నంద్యాల డోన్, నందికోట్కూరు, అళ్లగడ్డ అత్మకూరు, మున్సిపాల్టి ఉన్నాయి. స్వచ్ఛఅంగన్‌వాడీ లు(50 బండిఅత్మకూరు, బొల్లవరము చిన్నవంగలి, కాకనూరు యాలూరులు ఉన్నాయి. స్వచ్ఛబస్‌స్టేషన్‌గ కోవెలకుంట్ల ఎంపికైదని చెప్పారు. స్వచ్ఛ కార్యాలయాలు(30 నీటి యాజమాణ్య సంస్థ కార్యాలయం ,మున్సిపల్ కార్యాలయం నంద్యాల, జలవనరుల కార్యాలయం నంద్యాల ఎంపికైందిస్వచ్ఛ గ్రామ పంచాయతీలు(5) బనగానపల్లె కోవెలకుంట్ల,కౌలూరు పాండురంగాపురము నంద్యాల, స్వచ్ఛఅసుపత్రులుగా బనగానపల్లెమ ప్రాదమిక అరోగ్యకేంద్రము డోన్ ఏరియా అసుత్రి గవర్నమెంటుఅర్బన్ డెవలప్‌మెంటు అసుపత్రి బనగానపల్లె ,స్వచ్ఛ పరిశ్రమలుగా జయజ్యోతిసిమెంటు బనగానపల్లె అగ్రిసోషియల్ ఇండియా ప్రవేటు లిమిటెడ్ ఉడుములపాడు డోన్‌లు ఎంపికైనాయి. స్వచ్ఛ పరిశ్రమలు(యంయస్‌యంఈ) కింద ప్రేసిఫాస్ట్ ప్రవేటు లిమిటెడ్ బేతంచెర్ల నీలకంఠేశ్వర స్పీడ్ కార్పరేషన్ చాబోలు ఓం దుర్గారైస్‌మిల్లు నందిపల్లెలు ఎంపికైనాయి. స్వచ్ఛరైతు బజారుగా బనగానపల్లె ఎంపికైది. స్వచ్ఛ విలేజే అర్గనైజరున్లు ( 50) బన్నూరు బుక్కాపురము ఉంగరానికుండ్ల సిరువేళ్ల వడ్డరామాపురము గ్రామాలు ఎంపికైనాయని చెప్పారు వీరందరికి ఈనెల 6వ తేదిన కలెక్టరెట్‌లో అవార్డులు అందించడము జరుగుతుందని అమె స్పష్టము చేశారు.

# జిఎస్టీ ప్రయోజనాలను ప్రజలకందించాలి

**– ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి**

**కోడుమూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త ః** కూటమి ప్రభుత్వం పేద ప్రజలకందించిన జిఎస్టీ ప్రయోజనాలన్నీ తూ.చ తప్పకుండా ప్రజలకు అందించాలని కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి అన్నారు. ఈ మేరకు ప్రభుత్వం అందించే ప్రయోజనాలపై ఆయన శుక్రవారం పట్టణంలోని మెడికల్ షాపులు, వ్యాపార సంస్థలు, ఆరోగ్య సౌకర్యం కల్పించే ఆసుపత్రుల దగ్గరకు వెళ్లారు. దేశ వ్యాప్తంగా అమల్లోకి వచ్చిన జీఎస్టీ 2.0 నూతన విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్తూ వాటి వల్లే కలిగే ప్రయోజ నాలను వివరించే కార్యక్రమానికి టీడీపీ శ్రేణులంతా జనంలోకి వచ్చారు. ఈ సందర్భంగా వారంతా పట్టణంలో పర్యటించి ప్రభుత్వం అందించే ఫలాలను ప్రజలకు వివరించారు. అంతే గాక ఇటీవల భారీ వర్షాల మూలంగా పేదల ఇళ్లు, చేనేత కార్మిక కుటుంబాలు పెద్ద ఎత్తున నష్టం కల్గించాయి. ఈ సందర్భంగా దెబ్బతిన్న బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే నేరుగా కలిసి వారికి ప్రభుత్వం నుంచి అందే పరిహారం అందించేందుకు కృషి చేస్తానని హామిచ్చారు. అలాగే స్థానిక పెద్ద గేరిలో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యేకు ఏకరవు పెట్టారు. తమ కాలనీల్లో మురికి కాల్వల సమస్యలతో పాటు పాత క్రిష్ణాపురం గ్రామ రహదారి ఇరుకుగా మారిందని దీంతో ఈ మార్గాన వెళ్లే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయన్నాయని కోరుతూ ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అంతే గాక ఈ ప్రాంతంలో కమ్యూనిటీ హాల్‌ను నిర్మించాలని అన్నారు. ఈ సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఇక్కడకొచ్చిన ఎంపిడివో, తాహశీల్దార్ అధికారులకు ప్రజల సమస్యలపై వెంటనే పరిష్కరించేందుకు అవసరమయ్యే ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. ఈ సమస్యపై తాను కెడిసిసి జిల్లా



చైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయి వాటి పరిష్కారం కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ఎంపిడివో రాముడు, తాహశీల్దార్ నాగరాజు, మండల టీడీపీ కన్వీనర్ రామక్రిష్ణారెడ్డి, స్థానిక టీడీపీ, బిజెపి నాయకులు కె.యి మల్లికార్జున గౌడ్, గంగాధర్ నాయుడు, గోపాల్‌నాయుడు, బలరామ్, రవీంద్రగౌడ్, బడెస్సా గౌడ్, ఎల్లప్పనాయుడు, మాల మునిస్వామి, మోడల్ స్కూల్ కమిటి చైర్మన్ మధు, భాస్కర్, డీలర్ క్రిష్ణ, గౌండ రాముడు, వర్కార్ క్రిష్ణ, మహేష్‌నాయుడు, విఆర్వోలు ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# కలుగోట్లలో బావిలో దూకి వ్యక్తి మృతి

**వెల్దుర్తి, అక్టోబర్3, ప్రభాతవార్త**



మండల పరిధిలోని కలుగోట్ల గ్రామంలో అదే గ్రామానికి చెందిన నక్కలి యల్లక్రిష్ణ(45)అనే వ్యక్తి ఈతకు వెళ్లి మరణించిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే కూలీపనులతో జీవనం సాగించే ఇతను గ్రామసమీపంలోని క్రిష్ణాపురం రహదారి లో ఉన్న ఎసీ ్ల బావిలోఈతకు వెళ్లాడు. అతను వెళ్లిన సమయంలో పలువురు అక్కడ ఆ బావిలో ఈతపడుతున్నారు. యల్లక్రిష్ణ బావి పై నుంచి బావిలోకి తల కిందకు చేసి దూకాడు. నీటిలో మునిగిన ఇతను ఎంతకు బయటకు రాకపోవడంతో చుట్టు ఉన్న వారు బావిలోపలికి వెళ్లి చూసిన కనపడలేకపోవడంతో వెల్దురి్త పోలీసులకు, డోన్ ఫైర్‌ఇంజన్ వారికి సమాచారం ఇచ్చారు. డోన్ ఎస్ఎఫ్ఓ రంగస్వామిగౌడ్. ఎల్. ఎఫ్ శ్రీరాములు, ఫైర్‌మెన్‌లు చంద్ర, శేఖర్, ఫైర్ ఇంజన్‌తో సంఘన స్థలానికి చేరుకున్నారు. అప్పటికే చాలా చీకటి పడడంతో ఫైర్‌మన్ చంద్రమోహన్, గ్రామస్తుడు శ్రీకాంత్‌లు బావిలో లోపలికి వెళ్లి మృతదేహాన్ని గుర్తించి కొక్కెన్ని తగిలించి బయటకు లాగారు. మృతునికి భార్య మల్లేశ్వరి ఉంది.

# వైఎస్సార్‌సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి

**– పార్టీకి రుణపడి ఉంటా– చల్లా**

**అవుకు రూరల్, అక్టోబర్ 3, ప్రభాతవార్తః**



నంద్యాల జిల్లా అవుకు పట్టణంలోని చల్లా ఫామ్ హౌస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ నన్ను గుర్తుపెట్టుకొని నాకు వైఎస్సార్‌సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా ఎంపిక చేసినందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి రావడానికి సహకరించి సజ్జల రామ కృష్ణారెడ్డికి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మధుసూధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కాటసారి రాంభూపాల్‌రెడ్డి, కాటసాని రామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నేను మండలంలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా అందరిని కలుపుకొని పార్టీని బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్తానన్నారు. పార్టీ అదిష్టానం నాకు మరింత గుర్తింపు వచ్చేవిధంగా చేసినందుకు పార్టీకి కష్టపడి పనిచేస్తానని తెలిపారు. పార్టీకి నేను ఎల్లప్పుడు రుణపడి ఉంటానన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలను ఆకట్టుకునేలా కాశ్మీర్ ఎగ్జిబిషన్ ఉండడం అభినందనీయం



**కర్నూలు విద్య, అక్టోబర్ 3, ప్రభాతవార్తః** ప్రజలను ఆకట్టుకునేలా కాశ్మీర్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు, టీజీ వెంకటేష్, ఎంపీ బస్తిపాటి నాగరాజులు అన్నారు. నగరంలోని ఎగి ్జబిషన్ మైదానంలోఏర్పాటు చేసిన కాశ్మీర్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో టీజీ వెంకటేష్‌తో పాటు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆర్యవైశ్యసంఘం నాయకులు ఇల్లూరు లక్ష్మయ్య, మైనార్టీ నాయకులు నౌషాద్, కార్పొరేటర్ పరమేష్, ఎగ్జిబిషన్ నిర్వాహకులు కస్తూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈసందర ్బంగా కాశ్మీర్‌ఎగ్జిబిషన్‌ను రాజ్యసభ మాజీసభ్యులు టీజి వెంకటేష్, ఎంపీ బస్తిపాటి నాగరాజుతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఎగ్జిబిషన్ ప్రత్యేకతలను నిర్వాహకులు వారికి వివరించారు. అనంతరం టీజీ వెంకటేష్ మాట్లాడుతూ కర్నూలు నగరంలో అందరిని అకట్టుకునేలా కాశ్మీర్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. ఈఎగ్జిబిషన్‌ను సందరి ్శంచే ప్రజలు కాశ్మీర్‌లో ఉన్న అందలాను ఆశ్వాదించవచ ్చన్నారు. ఈఎగ్జిబిషన్‌ను ప్రతిఒక్కరు సందర్శించి ఆహ్లాదాన్ని పొందాలని కోరారు.

# దేవరగట్టుగా మారిన కలుగొట్ల

**: పలిగిన తలలు.. గాయాలపాలైన వైసిపి కార్యకర్తలు**

**: అసుపత్రిలో పరామర్శించిన కాటసాని**

**: తారా స్థాయికి చేరిన టిడిపి నాయకుల అరాచకాలు**



**కోవెలకుంట్ల, అక్టోబరు 3,ప్రభాతవార్త**





కలుగొట్లలో తెలుగుదేశం వైసిపి నాయకులు మద్య ఘర్షణ చోటకు చేసుకోవడముతో 6మండి వైసిపి నాయకుల తీవ్ర గాయాలపాలు కావడముతో కలుగొట్లలో ఒక సారిగా దేవరగట్టు కర్రల సామును తలపించింది గాయాలు పాలైన వైసిపి కార్యకర్తలను అసుపత్రాఇలో చేర్పించగా మాజీ యంయల్ఎ కాటసానిరామిరెడ్డి పరామర్శించారు వివరాలోకి వెళ్లితే కోవెలకుంట్ల పరిదిలోని రేవనూరు పోలీసు స్టేషన్ పరిదిలో ఉన్న కలుగొట్లన గ్రామంలో శుక్రవారము తెల్లవారగనే దేవగట్టును కర్రల సామును తలపించే విదముగా వైసిపి తెలుగు దేశం నాయకులు మద్య యుద్ద వాతావరణము ఏర్పండి. తెలుగు దేశం నాయకులు రెచ్చి పోయిన వైసపి కార్యకర్తలపై చేలరేగి వెంటపడి కర్రతో దాడి చేశారని బాదితులు అంటున్నారు. అయితే కొంత కాలంగా వైసిపి నాయకులు కౌవింపు చర్యలకు పాల్పడము జరుగుతోందని తెలుగు దేశం నాయకులు అవంటున్నట్లు సమాచారము. నియోజక వర్గంలో రామసుబ్బారెడ్డి పై దాడినమరువకు ముందే కులుగొట్లలో వైసిపి నాయకులపై దాడి జరిగిందని వైసిపి నాయకులు వాపోతున్నారు. ఈ దాడిలో వైసిపి నాయకులు బ్రహ్మం, సుదాకరరెడ్డి గుర్రప్ప, శ్రీను మరో ఇద్దరు తీవ్రగాయాలు అయ్యారు. వీరందని కోవెలకుంట్ల ప్రభుత్వం అసుపత్రికి తరలించారు విషం తెలిసి వెంటనే మాజీ యంయల్ఓ కాటసానిరామిరెడ్డి హుటాహుటిన కోవెలకుంట్ల ప్రభుత్వం అసుపత్రిక చేచుకుని బాదితులను పరామర్శించారు. ఈసందర్భము అయన మాట్లాడుతూ తెలుగు దేశం నాయకులు అరచాకాలు నానాటిక పెరిగి పోతున్నాయని అక్కడున తెలుగు దేశం నాయకులు గుండాలుగా వ్యవరిస్తున్నారని చెప్పారు. మాకు సమయంలో వస్తుంది ఇంతకుఇంత మూల్యము చెల్లించక తప్పదని అన్నారు.

# ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**ఆదోనిటౌన్, అక్టోబరు03, ప్రభాతవార్త;**



ఆదోని పట్టణంలోని బావాజీపేటకు చెందిన బోయ లక్ష్మి(19) అనే ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు వన్ టౌన్ సీఐ శ్రీరామ్ తెలిపారు. వివరాల్లోకి వెళితే... బోయ లక్ష్మి తండ్రి పెద్ద అంజిని పిండి మర వద్ద రోజువారి కూలీగా పనిచేస్తున్నాడు. తల్లిదండ్రులు సరోజ, పెద్ద అంజనిల పెద్ద కుమార్తె అయిన లక్ష్మి ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. శుక్రవారం ఉదయం పూజ చేసుకున్న లక్ష్మి ఆ తర్వాత ఉన్నట్లుండి తన గదిలోకి వెళ్లి తలుపు వేసుకుంది. చీరతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఎంతసేపటికీ తలుపు తీయకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు తలుపు పగలగొట్టి చూడగా లక్ష్మి ఫ్యాన్‌కు ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించింది. లక్ష్మి ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. సమాచారం అందుకున్న వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.